ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 344 బుధవారం 11-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై మీ ముసుగు తీయండి సార్

### వైఎస్ షర్మిల

**అమరావతి, డిసెంబర్ 10 :** కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు మరోసారి రాష్ట్ర ప్రజలను అవమానించినట్లే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఎక్స్ వేదికగా షర్మిల స్పందిస్తూ.. అసలు ప్లాంట్ ప్రతిపాదనే తమ దగ్గర లేదని అపహాస్యం చేసినట్లు మాట్లాడటం నిజంగా సిగ్గుచేటన్నారు. ప్రతిపాదన వస్తే ఆలోచన చేస్తామని చెప్పడం ఏపీ రాష్ట్ర ప్రయోజనాలతో బీజేపీ చెలగాటం ఆడుతోందనడాని నిదర్శమన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు మౌనంగా ఉండటం వారి చేతకాని తనానికి అద్దం పడుతుందని విమర్శించారు. కడప ఉక్కు సీమ ప్రజల హక్కు అని.. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రమే ఆధ్వర్యంలో నిర్మించి ఇచ్చేలా కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చిందని.. విభజన చట్టంలోనూ పెట్టిందన్నారు. అనంతరం అధికారంలోకొచ్చిన బీజేపీ సర్కార్ విభజన హామీలను కాల రాసిందని విమర్శించారు. సీమ ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. కడప ప్రజలకు తీరని ద్రోహం చేసిందన్నారు. తిరుపతి వేదికగా కడప స్టీల్‌పై ప్రధాన మోదీ హామీ ఇచ్చారని.. ఆ తరువాత సాధ్యం కాదని, సొంత గనులు లేకుండా కష్టమని, లాభదాయకంగా లేదని సన్నాయి నొక్కులు నొక్కారని వ్యాఖ్యలు చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నిస్తున్నాం. కడప స్టీల్‌పై మీ వైఖరి ఏంటి? కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ప్రకటనకు మీరిచ్చే సమాధానం ఏంటి? అసలు కేంద్రం పరిశీలనలో లేదనడం మీరు సమర్థిస్తారా ? కడప స్టీల్ ప్లాంట్ కడతారా ? కట్టరా? ఇప్పటికైనా స్టీల్ ప్లాంట్‌పై మీ ముసుగు తీయండి సార్. అనాడు బీజేపీ మోసం చేసిందని, కేంద్రం సహకరించక పోయినా.. రాష్ట్ర ప్రభుత్వమే ప్లాంట్



కడుతుందని ఒకసారి మీరు కొబ్బరి కాయ కొడితే... రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెండు సార్లు టెంకాయలు కొట్టారు. నాలుగు సార్లు శంకుస్థాపన జరిగి ఒక్క అంగుళం కూడా ముందుకు కదలని ప్రాజెక్టు ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది కడప స్టీల్ మాత్రమే" అని అన్నారు. "కేంద్రంలో బీజేపీ మూడో సారి అధికారంలో ఉందంటే మీ మద్దతుతోనే. మీకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం అనుకుంటే, మోడీ ఇచ్చిన పదవులు ముఖ్యం కాకపోతే, విభజన హక్కు ప్రకారం కడప స్టీల్‌ను కేంద్రం నిర్మించి ఇచ్చేలా ప్రకటన చేయించండి.

## యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!

**సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు**

**న్యూఢిల్లీ,డిసెంబర్10:** యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 10:**



దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకు తున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యాణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోద య్యాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

# పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

**ఉభయసభలు నేటికి వాయిదా**

**విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం**

**రాజ్యసభలో ఛైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం**



**న్యూఢిల్లీ,డిసెంబర్10:** అదానీ ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు దద్దరిల్లుతోంది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల విషయం, మణిపూర్ సంక్షోభంపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. అయితే ఈ విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దీంతో ఉభయసభలూ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడుతున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కొద్దిసేపటికే ఉభయసభలు వాయిదాపడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన 6 నిమిషాలకే వాయిదాపడింది. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పార్లమెంటు గౌరవాన్ని కాపాడాలని అధికార, ప్రతిపక్ష ఎంపీలను కోరారు. సభలో ఎంపీలు పార్లమెంటు గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తిస్తే.. ప్రజల్లోకి మంచి సందేశం వెళుతుంది అని ఆయన అన్నారు. పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తంచేశారు. 'మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. మనమందరం సభా గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదు' అని ఆయన పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇరు సభలు రేపటికి వాయిదా పడ్డాయి. మరోవైపు సభ వాయిదా అనంతరం అదానీ వ్యవహారంపై కేంద్రప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పార్లమెంటు వెలుపల ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. సభలు వాయిదాల పర్వం నేపథ్యంలో పార్లమెంటు సజావుగా నడపకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ విమర్శించారు. కాగా, మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేశారు. తిరిగి సభ పారంభమైనా మధ్యాహ్నం 1 గంటకు మరోసారి వాయిదాపడింది. ఇకపోతే పార్లమెంటులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈక్రమంలో ఆయన పక్షపాతిగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపించింది. ఈ అవిశ్వాస తీర్మాణానికి తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌తో సహా ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ ఓ మీడియా సంస్థతో పేర్కొన్నారు.

## ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

**కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్**



**తొలి సమయం హైదరాబాద్,డిసెంబర్ 10 :** కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుబీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

# జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత

- మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి
- మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది
- గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లినమనోజ్
- మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు
- ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతుల ఫిర్యాదు



**తొలి సమయం హైదరాబాద్,డిసెంబర్ 10:** మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్?పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్?పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్?తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్?లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్?కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్?పోర్ట్?లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు.

## స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం

**కేసీఆర్ పోరాటాన్ని రూపుమాపేలా సీఎం రేవంత్ ప్రయత్నాలు**

**రానున్న రోజుల్లో రేవంత్‌కు గుణపాఠం తప్పదు : కవిత**

**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 10**



స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే

# ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదు

**జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**తొలి సమయం డిసెంబర్ 10:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటా సిపిఎం మహబూబాబాద్ సిపిఎం వన్ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం చేసింది ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యల అధ్యయనం కోసం ఇంటింటి సిపిఎం కార్యక్రమం చేపట్టారు మహబూబాద్ పట్టణం 15వ వార్డు గిరి ప్రసాద్ నగర్ కాలనీలో వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయింది అన్నారు అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు పేదరికం నిర్మూలన మా ఎజెండా అంటారని,మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు అన్నారు, జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్య ల మీద అధ్యయనం కోసం ఇంటింటికి వెళు తున్నాం అన్నారు అధ్యయనం పేరున సిపిఎం సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కార దిశగా రానున్న రోజుల్లో పోరాటాలు చేయాలని నిర్ణయం




చేసింది అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అన్నారు వీటిని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు, 57 సంవత్సరాలు దాటిన వాళ్లకు ఫించన్ ఇవ్వాలని అన్నారు, కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల ప్రజల అగ్రహంతో ఫామ్ హౌస్ లో కూర్చున్నారని అన్నారు, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలని పేదలు నివసిస్తున్న కాలనీలో సైడ్ డ్రైన్ సరైన రోడ్డు వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నారనిఅన్నారు వీటిని పరిష్కరించకపోతే ఎర్రజెండా ఊరుకోదని, పోరాటాల నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ గాడి పల్లి ప్రమీల మాజీ వార్డ్ కౌన్సిలర్ పట్టణ కమిటీ సభ్యురాలు చాగంటి భాగ్యమ్మ, పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకన్న వీరనేని సుధాకర్ రమాదేవి రాంబాబు నలమాస వెంకన్న వినయ్ ఉమా నిర్మల సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ వర్గీకరణ కై కమిషన్ నియమించాలి

**- 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ల్లో గిరిజన ఇతరులను ఎన్నిక చేయడం పేసా చట్టంకు విరుద్ధం,వెంటనే గిరిజనేతరులను తొలగించాలి**

**- తుడుం దెబ్బ జాతీయ కమిటీ**





**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 10 :** జిల్లా కేంద్రం లోని ముదిరాజ్ భవన్ లో మల్లెల రాము అధ్యక్షతన ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహా సభ జరిగింది ఈ సభకు ముఖ్య అతిధులుగ శ్రీ గౌ రమణాల లక్ష్మయ్య తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ మరియు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ.. 1996 నుండి 2024 వరకు తుడం దెబ్బ ఎస్టీ వర్గీకరణ కొరకు అంచెలంచాలుగా పోరాడుతు 2024 ఆగస్టు 01 న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేసుకోవచ్చుని, ఆయా రాష్ట్రాల రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేసుకోవచ్చుని తీర్పు ఇవ్వడం జరిగింది అన్నారు ఎస్సీలతో పాటు ఎస్టీలకు కూడా వర్గీకరణ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగింది అన్నారు అందుకోసం ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలని తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూముల చుట్టూ కంధకాలు తవ్వుతున్నారు అన్నారు వాటిని వెంటనే విరమించుకోవాలి డిమాండ్ చేశారు .పోడు భూముల కోసం ఆదివాసులపై పెట్టిన కేసులను కూడా రద్దు చేయాలి అన్నారు. ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో గిరిజనేతరులలను ఎన్నిక చేయడం, ఏజెన్సీలో అమలవుతున్న “పేసా చట్టం” 2011 నిబంధనలకు విరుద్ధం.అన్నారు

కాబట్టి ఇందిరమ్మ కమిటీలలో తీసుకున్న గిరిజనేతలను వెంటనే తొలగించాలి అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగాలు రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల కోసం ఉన్న జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త జీవోను తీసుకొచ్చి 29 శాఖలో ఉన్న ఖాళీలను స్థానిక ఆదివాసులతో భర్తీ చేయాలని కోరుతున్నాం.అన్నారు. డిసెంబర్ 22.23.2024 న ములుగు జిల్లా ఎటూర్ నగరంలో జరుగు తుడుం దెబ్బ తొమ్మిదవ రాష్ట్ర మహాసభలలో ఆదివాసి విద్యార్థి ఆదివాసి మహిళ సంఘం రాష్ట్ర కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది. అన్నారు ప్రతి మండల నుండి అయిదుగురు మహిళలను ఐదుగురు విద్యార్థులను మండల కమిటీ మండల కమిటీలు బాధ్యత వహించి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొనలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు,ఉపాధ్యక్షులు, వట్టం కన్నయ్య,కోరం శేషయ్య,దనసరి రామ్మూర్తి మైపతి విన రాణి మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు అనంతరం జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

**నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కమిటీ :**
అధ్యక్షులు : సువర్ణపాక వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి : చీమల శివకుమార్ లను ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులు: తాటి స్వామి వట్టం శ్రీను బాబు కుంజ రామనాథం చింత సమ్మయ్య సొలం సహదేవ్, కార్యదర్శి : వేంపల్లి సతీష్, వాస%శీ% వెంకన్న,జెజ్జరి రాము, చీమల గోపాల్, గట్టి వెంకటేశ్వర్లు సువర్ణపాక సమ్మయ్య కోశాధికరి :బొందిళ్ళ సందీప్ తో పాటు 21 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అన్నారు.

# ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ షురూ..

**ఏఐ, డీప్ టెక్‌లతో పౌర సేవలు నిర్వహణ**

**అమరావతి,డిసెంబర్10:** అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధం అన్న విషయం అందరికీ తెలిసిందే. ఆ కోవకే చెందిన వార్త ఇది. ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వాట్సాప్ ద్వారా పౌర సేవలు వేగంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. మనం ప్రతీ సమాచారాన్ని పొందడానికి, చేరవేయడానికి వాట్సాప్‌ను ఎలా వినియోగిస్తున్నామో, ఇక ప్రభుత్వం కూడా మనకు అవసరమైన సేవలు వాట్సాప్‌లో అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఇకపై వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్ అంటూ తాజాగా ప్రకటించింది కూడా. పాలనలో మరింతగా సాంకేతికత వినియోగం అవసరమని, విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ ఆ పర్యవేక్షణ బాధ్యతలను ఆర్టీజీఎస్‌కు అప్పగించింది రాష్ట్ర ప్రభుత్వం. సమర్థవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని, రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని కూడా బాధ్యతలు ఫిక్స్ చేసారు. మొదటగా ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీకృతం చేసుకోవాలని.. అంతిమంగా ‘వాట్సప్ గవర్నెన్స్’ ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది. మంగళవారం సచివాలయంలో సీఎంవోతో సహా ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. కుల ధృవీకరణ దగ్గర నుంచి ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాలను పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలన్నది ప్రభుత్వ ఆలోచన. వినతుల పరిష్కార విధానం, ప్రజల సంతృప్తి స్థాయి కూడా ఆర్టీజీఎస్ పరిశీలించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. డ్రోన్లు, సీసీ కెమేరాలు, శాటిలైట్లు, ఐవోటీ డివైజ్‌ల ద్వారా సేకరిస్తున్న విజువల్స్‌ను కూడా సమీకృతం చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇటీవల గూగుల్ మ్యాప్‌ల ద్వారా గుర్తించిన గంజాయి తోటలను డ్రోన్ల సాయంతో ధృవీకరించుకోవడం జరిగిందని.. అలాగే రానున్న రోజుల్లో పంట తెగుళ్లను గుర్తించి, రైతులను అప్రమత్తం చేసేందుకు డ్రోన్లు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే రాష్ట్రంలోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించేందుకు డ్రోన్ల ద్వారా ప్రమాద స్థలాలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

**ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం**

**ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం**



**న్యూఢిల్లీ,డిసెంబర్10:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ–ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు. దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా ‘పూచో’ యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను దిల్లీ? ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

**కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు**

**బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు**



హైదరాబాద్,డిసెంబర్ 10: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు

**తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం**

**విజయోత్సవాల్లో ఎక్కడా తెలంగాణ సంస్కృతి కనిపించలేదు**

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శ**

**హైదరాబాద్,డిసెంబర్ 10:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. నిన్న విజయోత్సవాల్లో తెలంగాణ సంస్కృతి కనిపించలేదన్నారు. నిన్న కనీసం ఏ ఒక్కరిలోనైనా ఉద్యమ భావోద్వేగాలు కనిపించాయా? ఈ సంబరాల్లో ఎవరైనా జై తెలంగాణ అని నినదించారా? అని ప్రశ్నించారు. ద్రోహుల చెంత చేరి తెలంగాణ తల్లికి మోసం చేయవద్దన్నారు. పార్టీ గుర్తు ప్రచారం కోసం కాంగ్రెస్ తల్లిని ఆవిష్కరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమనే సామెతకు వారసులని జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా అక్కడ పెట్టిన పాట ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిని నిలువెత్తున చీల్చినా... వారి రక్తంలో ఎక్కడా తెలంగాణ ఆత్మ కనిపించదన్నారు.తెలంగాణ చరిత్రను పాతాళానికి తొక్కేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ యాసను విలన్ భాషలా... ‘తెలంగాణ’ అంటేనే అసహ్యించుకునే ఒక పదంలా, శాసనసభలో ‘తెలంగాణ’ అనే మాటనే నిషేధించే స్థాయికి వెళ్లారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అప్పట్లో ఏదో మత్తులో పడి తెలంగాణను ఏపీలో కలిపారని, ఇప్పుడు కూడా వనరులను దోచుకునే మత్తులో పడి తెలంగాణను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాన్నారు.

## నేను పార్టీలు మారడం లేదు..

**పార్టీలే నా వద్దకు వస్తున్నాయి: ఆర్ కృష్ణయ్య**

**అమరావతి,డిసెంబర్10:** బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ పార్టీ తరుపున ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్. కృష్ణయ్య పోటీ చేస్తున్నారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్. కృష్ణయ్య.. బీసీ రిజర్వేషన్లపై చట్టసభల్లో పోరాటం చేస్తానన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీతోనే సాధ్యమన్నారు. బీసీల కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి బీజేపీ ఈ అవకాశం ఇచ్చిందన్నారు. మరోవైపు తాను పార్టీలు మారడం లేదన్న ఆర్. కృష్ణయ్య పార్టీలే తన వద్దకు వస్తున్నాయని అన్నారు.

# తెలంగాణా తల్లి రూపాన్ని మార్చి ద్రోహం చేశారు

**తెలుగు తల్లికి,తెలంగాణా తల్లికి వ్యత్యాసం ఉండేలా రూపాకల్పన**

**రామాలయం, అయ్యప్పల పేరున చందాలు వసూలు.**

**గ్రామాల్లో మళ్లీ టిఆర్ఎస్ నే కోరుకుంటున్నారు**

**మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్**



**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ డిసెంబర్ 10:** తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ పై శాసనసభ్యులు నిప్పులు చెరిగారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకంచేశారు ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పరిపాలన ప్రారంభంలో తెలంగాణ తల్లికి తెలుగు తల్లికి తేడా ఉండే విధంగా తెలంగాణ మేధావులతో సమాలోచన చేశామని అన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ అనేది తెలంగాణ చారిత్రక ఘట్టంలో ఒక భాగం అని అన్నారు. ఇంతలోనే ప్రభుత్వము చేజారిపోవడం వలన తెలంగాణ తల్లి రూపకల్పనలో భారీ కుట్ర జరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస, నిరంకుశ పాలన నడుస్తుందని అన్నారు. అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం కావస్తుందని. అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పిరియడ్ లో రామాలయం అయ్యప్పదేవాలయాల్లో నిత్యం పూజలు జరిగేవని. స్వచ్ఛందంగా అందరి సహకారంతో రామాలయం అయ్యప్ప కార్యక్రమాలు జరిగేవని అన్నారు. కానీ ఇప్పటి పరిపాలనలో అయ్యప్ప రామాలయం కార్యక్రమాలకు చందా పుస్తకాలు ముద్రించి వసూలు కార్యక్రమానికి తెరతీసారని ఆరోపణ చేశారు.మానుకోటలో అభివృద్ధి కి తట్టెడు మట్టి పోయలేదనిఅన్నారు. గత పదేళ్ల పాలనలోని ఆనవాళ్లే కనపడుతున్నాయి అన్నారు.. మెడికల్ కాలేజీ సెంట్రల్ లైటింగ్ సిస్టం. ఇంజనీరింగ్ కాలేజీ. హార్టికల్చర్ ఇవన్నీ టిఆర్ఎస్ హయాంలోనే జరిగిపోయాయని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ జండా మళ్లీ ఎగురడం ఖాయమని జోస్యం చెప్పారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న. మాజీ వైస్ మున్సిపాలిటీ చైర్మన్ టిఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న. ఎలేందర్. బాలు నాయక్. రంజిత్. పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి సర్వ సభ్య సమావేశం

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న పి డి జి డాక్టర్ రాజేందర్ రెడ్డి**



**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 10:** లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన ముఖ్యఅతిథి డాక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి 8 గంటలకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశము లో గత సర్వసభ్య సమావేశం నుండి ఇప్పటివరకు చేసిన సేవా కార్యక్రమాలను ఆర్థిక నివేదికను ప్రధాన కార్యదర్శి లయన్ తమ్మి రమేష్ సభ్యులకు వివరించారు.ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారిచే నిర్వహించబడుతున్న హిందూ స్మశాన వాటికలో రెండు కొత్త ఫర్నిచర్ మరియు మౌలిక వసతుల రూపకల్పన గార్డెన్ ఏర్పాటు గూర్చి, ఈ లయన్ సంవత్సరంలో నూతన ప్రదేశంలో క్లబ్ సోషల్ ఏర్పాటు చేయుట గూర్చి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు నూతన సభ్యత్వం చేర్పించుట గూర్చి, పర్మినెంట్ ప్రాజెక్టులపై హాజరైన లయన్ సభ్యులందరు చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు ముఖ్య అతిథి లయన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో పిఎస్టీలు చేస్తున్న వినూత సేవా కార్యక్రమాలను అభినందించారు. నూతన సభ్యత్వమును ఎక్కువగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో .అమ్మాపురం గ్రామానికి చెందిన పేద రైతు జాటోత్ మంగీలాల్ కు 11000 రూపాయల విలువగల పవర్ స్ప్రేను 5000 రూపాయలకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి ఆర్థిక సహాయంతో అందించారు . ఈ సమావేశంలో వెంకట్ రెడ్డి ఏ డి సి ఎస్ డాక్టర్ కిరణ్ కుమార్ ఎడిసిఎస్ రేగురి వెంకన్న డాక్టర్ యాదగిరి రెడ్డి డాక్టర్ రామ నర్సయ్య పూర్వ అధ్యక్షులు విజయపాల్ రెడ్డి సీనియర్ లయన్స్ సభ్యులు హాజరైనారు.

# మానవ హక్కుల విలువలను విస్తరింప చేయాలి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్**

**మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి చేసిన టీం సభ్యులు**



**తొలి సమయం ఖమ్మం డిసెంబర్ 10:** మానవ హక్కుల విలువలను విస్తరింప చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అన్నారు డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంను జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ కేక్ కట్ చేసారు మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవ హక్కుల కులాల కతీతంగా మతాలకతీతంగా ఉంటాయనిఅన్నారు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ప్రతి ఒక వ్యక్తి మనుగడకు అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు హక్కులతోపాటు విధులు బాధ్యతలను గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజలకు కమిటీ సభ్యులకు గుర్తు చేశారు, ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితిలో చేస్తున్న సూచనలు ప్రకటనలు భవిష్యత్తును దుష్టిని పెట్టుకొని ప్రపంచ దేశాల మధ్య స్నేహ సంబంధాలను ఏర్పర్చుకోవడం అవసరమని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, గైడెన్స్ అడ్వైజర్ బి కే వీరయ్య,ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ,చందు కుమార్,కవిత, మహబూబాబాద్ జిల్లా పాక ధర్మేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు లాడ్లీ బహనా
# యోజన కింద ఏటా రూ.15 వేలు

**నేడు లబ్ధిదారుల 19వ విడుత ఖాతాల్లోకి జమ**

**న్యూఢిల్లీ,డిసెంబర్10:** మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెడుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే లాడ్లీ బహనా యోజన కింద మహిళలకు ఏటా రూ.15 వేలు జమ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ లాడ్లీ బహనా యోజనలో భాగంగా 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. మహిళల కోసం లాడ్లీ బహనా యోజన పథకాన్ని అమలు చేస్తోంది.

ఈ పథకం కింద లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 జమ చేస్తోంది. మొత్తంగా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా లాడ్లీ బహనా యోజన 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. డబ్బులు అకౌంట్లలో వేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలు.. తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 11వ తేదీన జన్ కళ్యాణ్ పర్వ్ ప్రారంభించనున్న సీఎం మోహన్ యాదవ్.. లాడ్లీ బహనా యోజన 19వ విడత డబ్బులు విడుదల చేయనున్నారు.లాడ్లీ బహనా యోజన కింద ప్రతీ మహిళకు నెలకు రూ.1250 చొప్పున ఏడాదికి రూ.15వేలు అందనున్నాయి. ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు జమ చేయనున్నారు. 2023 జూన్ నుంచి మధ్యప్రదేశ్‌లో మహిళలకు ఆర్థికంగా స్వతంత్ర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు, వారి పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు గానూ బీజేపీ ప్రభుత్వం ఈ లాడ్లీ బహనా యోజనను ప్రవేశపెట్టింది. లాడ్లీ బహనా యోజన కింద ప్రభుత్వం నుంచి నేరుగా సాయం పొందేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా మధ్యప్రదేశ్‌కు చెందినవారు అయి ఉండాలి. మహిళలకు పెళ్లి అయి ఉండాలి. భర్త చనిపోయిన మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి మహిళలు ఎవరైనా ఈ లాడ్లీ బహనా యోజనకు అప్లై చేసుకోవచ్చు. ఇక మహిళల వయసు.. 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలు పెట్టింది.

## మృతిడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన కొండా మురళీధర్ రావు



**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 10 :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ రాజ్ న్యూస్ రిపోర్టర్ మట్ట దుర్గ ప్రసాద్ తండ్రి కనకారావు మంగళవారం మరణించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వారి స్వగృహానికి వెళ్లి కనకారావు పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. తక్షణ సాయంగా 25000/ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు.

## మొగుళ్లపల్లిలో ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 10:** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మండల స్పెషల్ అధికారి సునీత, తహసిల్దార్ సునీత, ఎంపీడీవో మహబూబ్ హుస్సేన్, ఎంఈఓ కుమారస్వామి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ పాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజయ్య, మొగుళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి నరేష్ లు హాజరై సేమ్ కప్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్రీడలు శరీర దారుణ్యానికి, మానసికొల్లాసానికి ఉపయోగపడతాయన్నారు. అలాగే క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు.

## శ్రీ గోపాల గోవర్ధన గోశాలకు
## గోగ్రాసం వితరణ..

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల**

**నవీన్ గీత ల పెళ్లి రోజు వేడుకలో భాగంగా**



**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 10:** తొర్రూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ గీతల పెళ్లిరోజు సందర్భంగా తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ గోపాల గోవర్ధన గోశాల లో గల గోవులకు ధానా నిమిత్తమై ఒక ట్రాక్టర్ గడ్డి 4100 విలువ తో కొని గోశాల కమిటీ కి ఇవ్వడం జరిగినది. గోశాల కమిటీ వారు శిదిరాలు నవీన్ కుమార్ గీతలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ దేవుడిని గోమాతలను వారికి ప్రసాదిన్చాలని కోరుతున్నామని తెలిపారు.

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు
## తక్షణమే పేస్కేలు అమలు చేయాలి

**మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి**



**తొలి సమయం మహబూబాద్ డిసెంబర్ 10** సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఉద్యోగుల కు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలి సిపిఐ పార్టీ జిల్లా నాయకులు అజయ్ సారథి రెడ్డి అన్నారు జిల్లా కేంద్రం లోని ఎమ్మార్వో సెంటర్ లో ని దీక్ష శిబిరం లోని సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అభియాన్ ఉద్యోగులు .గత 18 సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్నారు అన్నారు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు వారు పేర్కొన్నారు విద్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మాట ఇచ్చి ఆ మాటలు నిలబెట్టుకోలేక వీరికి అన్యాయం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, మహంకాళి వీరన్న,ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

